క్లుప్తంగా

శ్రీచౌడేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ఠ



అమ్మవారిని దర్శించుకున్న కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్

కోడుమూరు రూరల్ : మండలంలోని వెంకటగిరి మసికొండపై వెలసిన శ్రీచౌడేశ్వరీ దేవి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గురువారం శ్రీచౌడేశ్వరీ దేవి నూతన విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. అమ్మవారికి 'కుడా' చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆదిమూలపు సతీష్, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, కాంట్రాక్టర్ గోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉదయం అమ్మవారికి వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంకటగిరి, కోడుమూరువాసులు రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, జనార్దన్ రెడ్డి, గిడ్డయ్య, నాగేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రమేష్ నాయుడు, రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

సి.బెళగల్: రైతులు, ప్రజలు పంట భూములు, స్థలాల విషయంలో వివాదాలకు, గొడవలకు వెళ్లకుండా సమరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోడుమూరు సీఐ మనుసూరుద్దీన్ సూచించారు. మండలంలోని కంబదహాల్ పొలం రస్తా విషయంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో రైతుల ఫిర్యాదు మేరకు గురువారం సీఐ రస్తాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరువర్గాల రైతులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇరుగు, పొరుగు రైతులు స్నేహభావంతో మెలగాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సమస్యలను గ్రామపెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని, సంతృప్తి చెందకుంటే పోలీసులను ఆశ్రయించాన్నారు. ఆవేశాలకుపోయి గొడవలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

కోడుమూరు: బాలికలు రక్తహీనత సమస్య తలెత్తకుండా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని రాష్ట్రీయ బాలస్వాస్థ్య అధికారిణి హేమలత సూచించారు. గురువారం మండలంలోని అమడగుంట్ల ప్రాథమిక పాఠశాలలో బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను మింగించారు. పోషక విలువలు లేని ఆహారం తీసుకోవడం రక్తహీనత తలెత్తుతుందని, బాలికలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నిస్సీగ్రేస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సి.బెళగల్‌లో వై ఏపీ నీడ్స్ జగన్

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌లో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. సచివాలయం - 2 పరిధిలో సాయంత్రం 4:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరు అవుతున్నారన్నారు. ప్రజలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పోలింగ్ సామగ్రి నిల్వ గదుల పరిశీలన

పాణ్యం: పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సామగ్రి నిల్వ చేసే గదులను తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఆర్ఐ మహేశ్వరరెడ్డి, మండల సర్వేయర్ మల్లేశ్వరీ పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గదులను పరిశీలించినట్లు చెప్పారు.

అమర వీరులకు నివాళి

కల్లూరు: అమర వీరుల ఆశయాలను సాధించుకుందామని కమ్యూనిస్టు సీనియర్ నాయకులు ఖాజా మోహిద్దిన్, రైతు కూలీ సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు సత్తిరాజు పిలుపునిచ్చారు. గురువారం నాయకల్లు గ్రామంలో అమర వీరుల సంస్మరణ సభ, చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను లక్ష్మన్న అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర గౌడ్, కార్యదర్శి శేఖర్, రైతు కూలీ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు స్వర్ణ పుల్లయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అరుణక్క, కమలక్క, నాయకులు రామన్న, వెంకన్న, లింగన్న, సుందరం, శివుడు, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై అవగాహన అవసరం

పాణ్యం: ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ శ్రీదేవి అన్నారు. ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని పాణ్యం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మానవ జీవితంలో ఆయుర్వేదం ఒక భాగమన్నారు. ఆయుర్వేద పితామహుడు ధన్వతరి జయంతి సందర్భంగా నేడు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్రిష్ణానాయక్ ,ఉపాధ్యాయులు జీవరత్నమ్మ, సి. వెంకటలక్ష్మి, ఆంజినేయులు, రామచంద్రానాయక్, గౌసియా, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

- టీడీపీ మోసపూరిత మాటలు నమ్మవద్దు
- పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని



పల్లెకు పోదాం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేముల: రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే, పల్లెకు పోదాం కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రం గడివేములలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన, గతంలో చంద్రబాబు సాగించిన పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఏవిధంగానైనా అధికారంలోకి రావాలనే స్వార్థంతో 2014 ఎన్నికల్లో చంద్రబాబు 850 హామీలను ఇచ్చి ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేశారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సిన పరిస్థితి అన్నారు. నేడు ఎక్కడా ఆ పరిస్థితి లేదని, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.వలంటీర్లకు ప్రభుత్వం అందించిన బుక్‌లెట్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, జిల్లా వ్యవసాయ విభాగం అధ్యక్షుడు శిరువ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఎంపీటీసీ వంగాల మహేశ్వరరెడ్డి, నాయకులు దేశం నాగేశ్వర రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రాము, చంద్రమౌళీశ్వరరెడ్డి, మేఘనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం

ఓర్వకల్లు: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఓర్వకల్లులో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు అవసరం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్‌డీ సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్‌తో పాటు, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచు నాగేశ్వరమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గజమాల వేసి మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్ల వైఎస్ జగన్ పాలనలో వివిధ పథకాల ద్వారా రూ.36.82 కోట్లను ఓర్వకల్లు ప్రజలకు అందజేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు మాట్లాడుతూ ఓర్వకల్లులో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా 301 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడమే గాక, రూ.7.40 కోట్లతో పక్కా గృహాలను నిర్మించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వినర్ లోటర్‌బాష, స్థానిక నాయకులు శంకర్‌రెడ్డి, మద్దిలేటి, మాజీ సర్పంచు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓర్వకల్లులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

వైఎస్ జగన్‌కు సాటిరారు

పాణ్యం: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించడంలో సీఎం జగన్‌కు ఎవ్వరు సాటిరారని మాజీ జెడ్పీటీసీ సభ్యులు సద్దల సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ అన్నారు. గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పాణ్యంలో ప్రారంభించారు. సచివాలయం-1 వద్ద సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి కుటుంబం ఆర్థిక పరిపుష్టి సాధించగలిగిందన్నారు. ఏపీకి సీఎం జగన్ అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ సుమంత్‌రెడ్డి, మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్ రెడ్డి, గృహసారథులు, కన్వీనర్లు, బాబు, ఎల్లకిట్లు, రంగనాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని కర్నూలు డీఎల్‌డీఓ పి.బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పెద్దటేకూరు గ్రామ సచివాలయం దగ్గర ఏపీకి ఎందుకు సీఎం జగనే కావాలని ఎంపీటీసీ మునిస్వామి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రజలకు చేసిన మంచిని వివరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ప్రభుత్వం 33 రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దీంతో ప్రజల జీవనప్రమాణాల్లో మార్పులు వస్తున్నాయన్నారు. అనంతరం మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి సంక్షేమ పథకాలను వివరించే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, పార్టీ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు హనుమంతు రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఈఓఆర్డీ రవికిషోర్, సచివాలయ సిబ్బంది, పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



పాణ్యంలోని సచివాలయం-1లో బోర్డును ప్రదర్శిస్తున్న దృశ్యం



పెద్దటేకూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

సంక్షేమ సారథితోనే పేదల అభివృద్ధి

- అర్హులైన వారందరికీ పథకాలు
- చంద్రబాబు మాయ మాటలను నమ్మకండి
- మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బీవై రామయ్య.



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు సిటీ: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే పేదల అభివృద్ధి సాధ్యమని వైస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు, నగరపాలక సంస్థ మేయర్ బీవై రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ తెలిపారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని బి.తాండ్రపాడు సచివాలయం-1 పరిధిలో గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల ద్వారా సచివాలయం-1 పరిధిలోని ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.19,30,94,910, పరోక్ష ప్రయోజనాల ద్వారా రూ.2,98,38,904 మొత్తం రూ.24,25,60,539 మొత్తాన్ని 33 సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలకు అర్హత అనేది రాజకీయ నాయకులు నిర్ణయించే వారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుందన్నారు. దళారీ వ్యవస్థను రూపుమాపింది, లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వ ఫలాలు జమ చేస్తూ పేదల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సీఎం జగనన్న విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు.

చంద్రబాబు మాయ మాటలు నమ్మకండి..!

గత టీడీపీ ప్రభుత్వం ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని, సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన వాటితోపాటు ఇవ్వని హామీలను కేవల నాలుగున్నరేళ్లలో అమలు చేశారని బీవై రామయ్య, జరదొడ్డి సుధాకర్ గుర్తు చేశారు. నాలుగున్నరేళ్లలోనే 4.90 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారని, మరికొన్ని భర్తీ చేయబోతున్నారన్నారు. 2013లో ఇళ్ల పట్టాలు ఇచ్చారని, ఇంత వరకు ఇళ్ల స్థలాలు చూపించలేదని గ్రామస్తులు మేయర్, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందిన ఎమ్మెల్యే ఈ విషయంపై అసెంబ్లీలో ప్రస్తావించానని గుర్తు చేశారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం చేస్తామని మేయర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలకు మేలు జరుగుతుంటే ఓర్వలేని చంద్రబాబు మాయమాటలను నమ్మొద్దని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీడీఓ అజాంఖాన్, ఈఓఆర్డీ అనురాధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహబూబ్ బాషా, సి.బెళగల్ జెడ్పీటీసీ గిరిజోన్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు డి.వాసు, స్థానిక నాయకులు చిన్నలక్ష్మన్న, మోహన్‌బాబు, దిన్నెదేవరపాడు హరినాథ్ రెడ్డి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు జగనన్న సంక్షేమ ఫలాలు

కోడుమూరు రూరల్: పార్టీలకతీతంగా గ్రామ సచివాలయాలు, వలంటరీ వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. గురువారం కోడుమూరులోని గ్రామ సచివాలయం-1లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఏ జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించడంతో పాటు, సంక్షేమ పథకాల బోర్డును అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చంద్రబాబు 600హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసం చేస్తే, సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఎంతో ప్రమాదకరమైన వ్యక్తి అని, అభిమానులను రెచ్చగొట్టడం, కులాలను అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే డా.సుధాకర్ స్థానిక వైసీపీ నేతలతో కలిపి వైఎస్సార్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులర్పించడంతో పాటు, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్, గ్రామ సర్పంచులు బాలక్రిష్ణ, మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్, స్థానిక నాయకులు మధుమోహన్‌రెడ్డి, అద్దుగల రాజశేఖరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బలరాం, పాపిరెడ్డి, కొలుట్ల, రమణారెడ్డి, ఇమ్మానేయులు, సచివాలయ సిబ్బంది, వలంటరీలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే మహిళల ఆర్థికాభివృద్ధి

గూడూరు రూరల్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారానే పేద మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యపడిందని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని హరిజన వాడలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో సంక్షేమానికి బదులు ప్రతి పథకంలో జన్మభూమి కమిటీల అవినీతి కనిపించేదన్నారు. కార్యక్రమంలో చైర్మన్ వెంకటేశ్వర్లు, వైఎస్ చైర్మన్లు పీఎస్ అస్లాం, లక్ష్మన్న, పట్టణ కన్వీనర్ అబేలు, మాజీ జెడ్పీటీసీ ఎల్.వెంకటేశ్వర్లు, నాయకులు ఖలీల్, కిషోర్, నందకిషోర్, విజయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం



సి.బెళగల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, నాయకులు

సి.బెళగల్: అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసి న్యాయం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రం సి.బెళగల్ గ్రామ సచివాలయం -1లో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని ఒక్క సచివాలయం -1 పరిధిలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా రూ.33,48,33,977లను అర్హులైన ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే సంక్షేమ బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా గ్రామంలోని దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను, ఎంపీటీసీ సభ్యుడు వీరన్న గౌడ్, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



దుర్వేశిలో వృద్ధురాలికి సంక్షేమపథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

గడివేముల: పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం దుర్వేశి గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మండ్ల మమత, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, రమేష్, పరమేశ్వరరెడ్డి, దేరెడ్డి శంకర్ రెడ్డితో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు.

ఆర్‌బీకేల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు స్థానికంగానే అవసరమైన అన్ని రకాల సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని అన్నారు. గురువారం దుర్వేశి గ్రామంలో ఆర్‌బీకే, సచివాలయం, హెల్త్ సెంటర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్లారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, రామోహ్మన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, రఘుమాధవరెడ్డి, పుల్లయ్య, మేఘనాథరెడ్డి, గోపాలయ్య, రాఘవయ్య, శేఖర్, ఏడీఏ రాజశేఖర్, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎం హజరత్, ఏఈలు మూర్తి, భాస్కర్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న సిద్ధాలింగమూర్తి

సి.బెళగల్: గృహ నిర్మాణాల్లో పురోగతి లేకపోతే చర్యలు తప్పవని జిల్లా హౌసింగ్ పీడీ సిద్ధాలింగమూర్తి సంబంధిత అధికారులను హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణల తీరుపై చర్చించారు. మండల వ్యాప్తంగా 189 గృహాలు మంజూరయ్యాయని, 113 మంది లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోగా, ప్రారంభదశలో 4, బేస్‌మట్టం లెవల్‌లో 44, రెంటల్ లెవల్ 14, ఆర్‌సీ లెవల్‌లో 14 గృహాలు ఉన్నాయని హౌసింగ్ ఏఈ సుమంత్ పీడీకి తెలిపారు. ఇళ్ల దగ్గర వ్యక్తిగత ఇంకుడు గుంతల ఏర్పాటు, వ్యక్తి మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పీడీ ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, ఏపీఓ లక్ష్మన్న, ఈసీ పృథ్విరాజ్, ఏపీఎం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలి

గూడూరు రూరల్: జగనన్న కాలనీల్లో చేపట్టిన గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి పేర్కొన్నారు. గూడూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు అవసరమైన విద్యుత్, నీరు, మట్టి రోడ్లు వంటి సౌకర్యాలతో పాటు లబ్ధిదారులకు ఇసుక, సిమెంటు, స్టీల్ వంటి సామాగ్రిని ప్రభుత్వం సమకూర్చిందన్నారు. బేస్‌మెంటు వేసుకునేందుకు రూ. 35 వేల వరకు ఆర్థిక సహాయాన్ని బ్యాంకుల ద్వారా వైకేపీ సిబ్బంది అందించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాముడు, హౌసింగ్ ఏఈ జమ్మన్న పాల్గొన్నారు.

అక్రమ క్వారీ సీజ్

కర్నూలు (న్యూటౌన్): నగరానికి చెందిన అహ్మద్ బాషా, డోన్‌కు చెందిన మాధవరం శంకర్‌రెడ్డి ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామంలోని సర్వేనంబర్ 29సి, 37ఎ, 37బిలో అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనధికారికంగా నిర్వహిస్తున్న క్రషర్‌ను, ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టర్‌ను ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. తనిఖీల్లో విజిలెన్స్ ఏడీ బైరాగినాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ అహ్మద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పాణ్యం: మండల పరిధిలోని కౌలూరు గ్రామానికి చెందిన చెట్ల పుల్లయ్య (36) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. గురువారం గ్రామ సమీపంలోని ఎస్ఆర్‌బీసీ కాలువ వద్ద పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గుర్తించిన స్థానికులు శాంతిరామ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ హరిప్రసాద్

కోడుమూరు రూరల్ : బీఎల్వోలు తమ బూత్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి డిసెంబర్ 7వతేదీలోగా ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ ఆదేశించారు. గురువారం కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణలపై బీఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. ఓటరు జాబితాను ఇంటి యాజమానులకు చూపించి ఏవైనా పేర్లు తప్పులున్నా, ఫొటోలు సరిగా లేకపోయినా సరిచేయాలని సూచించారు. అదేవిధంగా అర్హులైన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే ఫారం 6,7,8 ఫారాలల్లో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కోడుమూరు తహసీల్దార్ జయన్న, ఎన్నికల డీటీ ప్రవీణ్‌కుమార్, సూపర్ వైజర్లు కృష్ణారెడ్డి, మంజుల, బీఎల్వోలు పాల్గొన్నారు.

అర్హుల ఇళ్లకే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్

సి.బెళగల్: అర్హులైన పేదల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రం సి.బెళగల్‌లో నాల్గవరోజు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, గ్రామస్తులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కోట వీధిలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేకూరిని లబ్ధిని ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో 99 శాతం అమలు చేశారని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వీరన్నగౌడ్, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, ఏఓ మల్లేష్‌కుమార్, ఏపీఓ లక్ష్మన్న, ఏపీఎం వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, కృష్ణప్రసాద్ నాయుడు, వీఆర్వోలు శేఖర్, నాగమ్మ, వైస్సార్‌సీపీ నాయకులు బస్సయ్య, రఘురెడ్డి, నాగరత్నం, లచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.